## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన దాతలు



తొలి సమయం శ్రీరంగాపూర్ మే 8

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పెద్దమ్మ గుడినిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణం కు1) క్రీస్తు శేషులు ఈరపాగ లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు 5000 రూపాయలు 2) కీర్తిశేషులు కుమ్మరి వెంకటయ్య జ్ఞాపకార్థం 5000 రూపాయలు 3) కీర్తిశేషులు ఈరపాగ పెద్ద బుచ్చన్న జ్ఞాపకార్థం వారి కుమారుడు 5 వేల 116 రూపాయలు 4) క్రీస్తు శేషులు మెంటపల్లి సాయన్న జ్ఞాపకార్థం వారి కుమారులు 5000 రూపాయలు5) క్రీస్తు శేషులు నాశనల్లి బాలస్వామి వారి కుమారుడు 5000 రూపాయలుమేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరగౌని భారతి ఎల్ల గౌడు ఉపసర్పంచ్ సామేలు మాజీ ఎంపిటిసి దామోదర్ గౌడ్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాజీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగన్న వీరపాగ శ్రీరామ్ డాక్టర్ సురేష్ జగతిభూషణ్ నాయుడు శంకర్ నాయుడు కుమ్మరి దశరథ కృష్ణయ్య బుక్క సుధాకర్ కుమ్మరి శంకర్ నరేష్ వెంకటయ్య సుగ్రీవుడు కుమ్మరి బుచ్చమ్మ నాగన్న గోవిందు వార్డ్ మెంబర్ అశోక్ ప్రవీణ్ కుమార్ గంగన్న ఆంజనేయులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం - వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ



తొలి సమయం మహబూబాబాద్ మే 8

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డా. జగదీశ్వర్ , ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధీర్ రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసీమియా ఒక వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, రక్తం లో హీమోగ్లోబిన్ సరైన విధంగా తయారవదు అందువల్ల రక్తహీనత వస్తుంది ముందస్తు పరీక్షలు, ప్రజల్లో అవగాహన ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. యువత వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసీమియా బారిన పడే పిల్లల జననాన్ని తగ్గించవచ్చని సూచించారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు తలసీమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, రక్తదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ నుండి ఈ రోజు వరకు 4050 గర్భిణీ స్త్రీలకు తలసీమియా హెచ్‌పిఎల్‌సి పరీక్ష నిర్వహించగా అందులో 114 మందికి మైనర్ తలసేమియా గా ఒకరికి మేజర్ తలసేమియగా నిర్ధారించడం జరిగింది. అనంతరం వారి ఆద్వర్యంలో మహబూబాబాద్ లోని బ్లడ్ బ్యాంక్ లో 5 గురి చే రక్త దానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలసీమియా ప్రోగ్రాం అధికారి డా. శ్రవణ్ కుమార్, డా. లక్ష్మీనారాయణ, డా. విరాజిత, డా. అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. పురుషోత్తం, ఎంపిహెచ్ఈఓలు కె.ఎల్.ఎన్. స్వామి, తోట శ్రీనివాస్, లోక్య, ఎంఎల్‌హెచ్‌పి నిఖిల్, విగ్నేష్, మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఫెన్సింగ్‌కు గ్రామస్తుల అడ్డగింత

### గ్రామస్థుల, అటవీశాఖాధికారుల మధ్య ఉద్రిక్తత వాతావరణం





తొలి సమయం కొత్తగూడ 08 మే 2026

కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి శివారులో అటవీ శాఖ చేపట్టిన ఫెన్సింగ్ పనులను గ్రామస్తులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివాదాస్పద భూమి అంశం తెలంగాణ హై కోర్ట్ లో విచారణలో ఉండగానే పనులు ప్రారంభించడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంలో అటవీ శాఖ భూమి కోల్పోవడంతో, ప్రభుత్వం పొగుళ్లపల్లి శివారులోని 73.1 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు బదిలీ చేసింది. అయితే ఈ భూమిని తాము ఏళ్లుగా సాగు చేసుకుంటూ పశువుల మేత కోసం వినియోగిస్తున్నామని గ్రామస్తులు అంటున్నారు. గత సంవత్సరం జూన్ 1న ప్రారంభమైన ఫెన్సింగ్ పనులను అప్పుడే గ్రామస్తులు అడ్డుకున్నారు. భూమి హక్కుల పరిరక్షణ కోసం గ్రామానికి చెందిన మోకాళ్ల రవి నాయకత్వంలో గిరిజనులు హైకోర్టును ఆశ్రయించారు. కేసు పెండింగ్‌లో ఉండగానే మళ్లీ పనులు ప్రారంభించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. శనివారం పనులు పునఃప్రారంభించడంతో గ్రామంలో తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల పహారాలో పనులు కొనసాగించేందుకు అధికారులు ప్రయత్నించగా, గ్రామస్తులు అడ్డుపడ్డారు. గ్రామస్తుల వాదన: కోర్టు తీర్పు రాకముందే భూమిని స్వాధీనం చేసుకోవడం అన్యాయం. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిక. అధికారుల వాదన: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే సరిహద్దుల ఏర్పాటు. శాంతిభద్రతలు కాపాడేందుకు చర్యలు.

# మానుకోటలో ఇసుక మాఫియా సిండికేట్...

**ప్రభుత్వ ఇసుక విక్రయ కేంద్రాన్ని మాయం అయ్యిందా!**

**ప్రైవేటు ఇసుక మాఫియా బలోపేతం కావడం కోసం మాయం చేశారా!**

**చేతివాటం ప్రదర్శిస్తూ ప్రైవేట్ ఇసుక మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలు కావడానికి అధికారులే సహకరిస్తున్నారని ఆరోపణలు**

**ఫాతిమా స్కూల్, ఎస్పీ ఆఫీస్, బీసీ కాలనీ సమీపంలో ఓపెన్ సీక్రెట్ గా ఇసుక వ్యాపారం**

**..గోదావరి ఇసుక నేరుగా వినియోగదారుల ఇంటి వద్దకు మాత్రమే పర్మిషన్ ఉంటుంది, పట్టణంలో గోదావరి ఇసుక ను ఫేక్ ఇందిరమ్మ ఇండ్ల పర్మిషన్లతో జనం జేబులను లూటీ చేస్తున్న ట్రాక్టర్ల ఇసుక మాఫియా..**

**కాగితాలు లేని ట్రాక్టర్లు , మైనర్ డ్రైవర్లు , రాత్రింబవళ్లు పట్టణంలో విచ్చలవిడిగా అతివేగంతో పోతున్న గోదావరి ఇసుక ట్రాక్టర్లు , చేతి వాటం కారణంగా పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అని వినపడుతున్న ఆరోపణలు**





తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మే 8:

మానుకోట జిల్లా కేంద్రంలో ఇసుక మాఫియా వ్యాపారం , వ్యవస్థీకృతమైపోయింది. ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయం ఇసుక మాఫియా పరం అవుతోంది. భారీ వాహనాలతో గోదావరీ ఇసుక పట్టణానికి వస్తోంది, ఆ వాహనంలో వస్తున్న ఇసుకకు పర్మిషన్ ఉంటుంది కానీ వాహనంలోని ఇసుకను పట్టణంలోని ట్రాక్టర్లు టన్ను 1200 కు కొంటున్నారు.. ఒక్కో ట్రాక్టర్లో మూడు టన్నుల ఇసుక పడుతుంది అంటే సుమారు 3400 రూపాయలకు కొని 6000 నుండి 6,500 వరకు ట్రాక్టర్లు అమ్ముకుంటున్నాయి.. ఇలా పట్టణంలో ట్రాక్టర్లు సంచరిస్తూ అమ్ముకోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి కనుక ప్రభుత్వమే ఇసుక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు నాణ్యతతో కూడిన ఇసుకతో పాటు అందుబాటు ధర తో ఇందిరమ్మ ఇళ్ళకు మరియు పట్టణ ప్రజలకు అందించి, ప్రభుత్వ ఆదాయంతో పాటు, పట్టణ ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.. మానుకోట జిల్లా కేంద్రంలోని అనంతారం సమీపంలో గత ప్రభుత్వం ఇసుక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సుమారు మూడు కోట్ల రూపాయల ఇసుకను అనగా 300 లారీల ఇసుకను డంపు చేశారు, ఇప్పుడు ఆ ఇసుక దొంగల పాలవుతోంది, మిగిలింది మట్టి పాలవుతోంది, ఇప్పుడు ఆ ఇసుకపై జిల్లా అధికారులు కళ్ళులేని కబోదుల్లా , విన్నా పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడానికి కారణాలు ఇసుక మాఫియా అందించే చేతివాటమేనని తెలుస్తోంది.. మానుకోట జిల్లా కేంద్రంలో ఇసుక మాఫియా పెట్రేగిపోతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గోదావరి ఇసుకను ఫేక్ ఇందిరమ్మ బెనిఫిషర్స్ పేరున పట్టణ ప్రజలకు అమ్ముకుంటున్నారు. అలా ట్రాక్టర్లు పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ గోదావరి ఇసుకను అమ్ముకోవడానికి పర్మిషన్ లేవు , అయినా కూడా పర్మిషన్లు ఉన్న వాళ్ళ లాగ సజావుగా ఇసుక వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు పోగేసుకుంటున్నారు.. ప్రభుత్వ ఇసుక విక్రయ కేంద్రాన్ని నాశనం చేయడంలో ప్రైవేటు ఇసుక మాఫియా హస్తం ఉండడం వలన తన ప్రజలు గోదావరి ఇసుకను కొనుకుంటున్నారు దోపిడికి గురవుతున్నారని వినపడుతున్న విమర్శలు.. జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్ ఎస్పీ ఆఫీసు, బీసీ కాలనీ సమీపంలో ఇసుక వ్యాపారంతో లక్షలాది రూపాయలు ప్రైవేటు ఇసుక మాఫియా పోగేసుకుంటుంది, రెవెన్యూ మైనింగ్ పోలీస్ అధికారులకు ముడుపులు ముట్టడం వలన ప్రైవేటు ఇసుక మాఫియా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోందని ఆరోపణలు వినపడుతున్నాయి. నేమ్ ప్లేట్ లేని , కాగితాలు లేని, డ్రైవర్లకు లైసెన్సు లేని ట్రాక్టర్లు కనీసం మచ్చుకైనా ఒకటి రెండింటిని సీజ్ చేసిన సందర్భాలు లేకపోవడమే ఇందుకు నిదర్శనంగా తెలుస్తోంది..కనుక వెంటనే ప్రభుత్వ ఇసుక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రైవేటు ఇసుక ఇసుక మాఫియా చెక్ పెట్టి , ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడి, ఇసుక మాఫియా నుండి ప్రజలు దోపిడీ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.. కనుక వెంటనే విచ్చలవిడిగా గోదావరి ఇసుక పేరున సంచరిస్తున్న ట్రాక్టర్ల కాగితాలు, డ్రైవర్ల లైసెన్సులను పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ప్రత్యేక విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

తొలి సమయం మహబూబాబాద్ మే 8



శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారి, అన్ని మండల విద్యాశాఖ అధికారులతో కలసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ, విద్యాశాఖ పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు, 1వ రోజు ప్రారంభోత్సవాలు మైనర్ రిపేర్లు చేపట్టిన వసతుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపు ల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు, 2, రోజు పదవ తరగతి, ఇంటర్మీడియట్ రీమెడియన్ క్యాంపుల నిర్వహణ, ప్రతి సబ్జెక్టు వారీగా నిపుణుల చేత బోధనలు, హాజరు శాతం పర్యవేక్షణ పురోగతిపై సమీక్ష మధ్యాహ్న భోజనం అందించుట, ఏడిస్థాయి అధికారి చేత పర్యవేక్షణ కార్యక్రమాలు, 3,వరోజు సర్పంచులతో పాఠశాల విద్యా కార్యక్రమాలపై వర్క్ షాప్, మండల స్థాయిలో కార్యక్రమాలు, డిజిటల్ ప్రచారం, 4వ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ర్యాలీలు, తల్లిదండ్రుల సమావేశాలు, పూర్వ విద్యార్థుల సమావేశాలు, 5వ రోజు గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శనలు, ఉత్తమ పాఠకుల గుర్తింపు, బుక్ టాక్ కార్యక్రమాలు, పుస్తకాల పంపిణీ శిబిరాలు, 6వ రోజు కలలు హస్తకళలు సంస్కృతిక దినోత్సవ కార్యక్రమాలు, చిత్రలేఖనం, హస్తకళలు, కోలాటం, ఒగ్గు కథ, సాంప్రదాయ కళా ప్రదర్శనలు, దివ్యాంగ విద్యార్థుల కళాఖండాల ప్రదర్శన, ఉత్తమ విద్యార్థుల గుర్తింపు సన్మానం,7వ రోజు విద్య విజయోత్సవ దినోత్సవం , విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మాన కార్యక్రమాలు, ప్రతి విభాగానికి సంబంధించి ముగ్గురు టాపర్లను పురస్కారం, ప్రజా ప్రతినిధులు అధికారులు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రాధాన్యత ఇవ్వాలని, షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాలకు సంబంధించి వీడియో ఫోటో డాక్యుమెంటరీ రెడీ చేయాలన్నారు, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై పట్టు వచ్చే విధంగా మాట్లాడాలని తద్వారా వారి భవిష్యత్తుకు కార్యచరణ ప్రణాళికా ప్రకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పీఎం శ్రీ పాఠశాలల లో ఉన్న విధంగా ప్రతి పాఠశాలలో క్రమశిక్షణ పట్టుదల ప్రతి సబ్జెక్టు పై నాలెడ్జ్ తో కూడిన, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించాలని సూచించారు,కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారుల అభిప్రాయాలను తెలుసుకుని సుదీర్ఘంగా సమావేశం నిర్వహించిన కలెక్టర్,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, విద్యాశాఖ ప్లానింగ్ ఏసీజీ విభాగాల అధికారులు శ్రీరాములు, అప్పారావు, పూర్ణచందర్, సంతోష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్ప్రే పంపుల పంపిణీ

**ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**



తొలి సమయం కొత్తగూడ 08 మే 2026

రైతు సంక్షేమమే లక్ష్యంగా, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని సంకల్పంతో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో మహబూబాబాద్ రైతులకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అండగా నిలిచి రైతులకు స్ప్రే పంపులను పంపిణీ చేశారుగూడూరు మండలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఉచితంగా ఫర్టిలైజర్ పవర్ స్ప్రే పంపులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ లు పంపిణీ చేశారు. వరంగల్ రీజినల్ ఆఫీస్ పరిధిలో యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ట్రస్టు ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు వ్యవసాయంలో సహాయపడినందుకు ప్రాథమిక పరికరాలను అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని సంకల్పంతో, ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనక స్కీములను ప్రవేశపెడుతున్న ఆ స్కీముల గురించి రైతులకు తెలియడం లేదు అని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి స్కీమ్ గురించి రైతులు తెలుసుకొని లబ్ది పొందాలని హుస్సేన్ అన్నారు. రాబోవు రోజులలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ధీమాను వ్యక్తం చేశారు.


# జనార్ధన్ రెడ్డి 'జాదూ'తో కోణాపురం సిరుల గ్రామం

**ఒక విత్తనం మార్చిన తలరాత వలసలకు చెక్,**

**యువతకు ఉపాధి, రైతుకు రెట్టింపు లాభం**

తొలి సమయం కొత్తగూడ 08 మే 2026

కోణాపురం (కొత్తగూడ మండలం) ఇరవై ఏళ్ల క్రితం ఈ గ్రామం పేరు వినగానే గుర్తుకు వచ్చేది అప్పుల బాధ, వలసల దారి, పంటల వైఫల్యం. వ్యవసాయం మీదే ఆధారపడి జీవించే రైతులు సాధారణ పంటలతో లాభం లేక నిస్సహాయంగా రోజులు గడిపేవారు. అలాంటి సమయంలో ఈ నేలపై మార్పు విత్తనాన్ని చల్లిన వ్యక్తి కర్ర జనార్ధన్ రెడ్డి."సాధారణ పంటలతో రైతు బతుకు మారదు విధానం మారాలి" అనే ఆలోచనతో ఆయన ముందుకు వచ్చారు. ధాన్యం సాగులో కొత్త మార్గాన్ని చూపాలని సంకల్పించారు. అప్పట్లో చాలా మందికి తెలియని "ఆడమగ వరి" (హైబ్రిడ్ సీడ్ ప్రొడక్షన్) విధానాన్ని గ్రామ రైతులకు వివరించడానికి ఇంటింటికి వెళ్లారు. మొదట ఎవరూ పట్టించుకోలేదు. విమర్శలు, అనుమానాలు, నిరుత్సాహంఅన్నీ ఎదురయ్యాయి. అయినా ఆయన పట్టు విడవలేదు. తన స్వశక్తితో సుమారు ఇరవై ఎకరాల్లో హైబ్రిడ్ వరి విత్తన ఉత్పత్తిని ప్రారంభించారు. శ్రమ, శాస్త్రీయ పద్ధతులు, క్రమశిక్షణఈ మూడు ఆయుధాలుగా తీసుకుని సాగు చేశారు. ఫలితం ఆశ్చర్యపరిచింది. సాధారణ పంటతో పోలిస్తే రెట్టింపు లాభం వచ్చింది. అదే క్షణం నుంచి కోణాపురం రైతుల దృష్టి మారింది. ఆ విజయం గ్రామం మొత్తానికి నమ్మకాన్ని నూరింది. ఒక్కొక్కరిగా రైతులు ఈ విధానాన్ని అవలంబించారు. కొద్ది కాలంలోనే గ్రామం మొత్తం "ఆడమగ వరి" సాగులోకి మారిపోయింది. వలసలకు చెక్ పడింది. అప్పుల చక్రం నెమ్మదిగా ఆగింది. వ్యవసాయం మళ్లీ గౌరవాన్ని తెచ్చుకుంది. ఈ సాగుతో పాటు విత్తన కంపెనీలతో అనుబంధం ఏర్పడి, పంటకు అవసరమైన పెట్టుబడి, సాంకేతిక సలహాలు, పర్యవేక్షణ ఒకే వ్యవస్థలో లభించాయి. దాదాపు 200300 మంది యువకులకు అదే గ్రామంలో ఫీల్డ్



వర్కర్లు, ఆర్గనైజర్లుగా ఉపాధి దొరికింది. ప్రస్తుతం సుమారు వెయ్యి ఎకరాల్లో ఈ సాగు జరుగుతోంది. ఒకప్పుడు పంటల వైఫల్యంతో వలసలు వెళ్లే కోణాపురం ఇప్పుడు సిరుల వర్షం కురిపించే పచ్చని గ్రామంగా నిలిచింది. రైతు ముఖంలో చిరునవ్వు, యువత చేతిలో పని, గ్రామంలో ఆర్థిక స్థిరత్వంఇవి అన్నీ కలిపి "జనార్ధన్ రెడ్డి జాదూ"గా మారాయి. ఇది కేవలం ఒక వ్యక్తి విజయం కాదు. మార్పు సాధ్యమే అని నమ్మిన సంకల్పం విజయం. ఒక విత్తనం మారితే తలరాత మారుతుందని కోణాపురం నిరూపించింది.



